ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.08.2024 సమయం :18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలుగు భాష అద్భుతమైన భాష అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ నెల 29న తెలుగు బాషాదినోత్సవం సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
2. ప్రభుత్వం పై ఒత్తిడి ఉన్నప్పటికీ వెనకడుగు వేయకుండా హైడ్రా... అన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
3. హైదరాబాద్ నగరంలో గత 20 రోజులుగా 18 ప్రాంతాల్లో కూల్చివేతలు జరిపి 43 ఎకరాల భూమిని స్వాధీనపరుచుకున్నట్లు హైడ్రా తెలిపింది.
4. రాష్ట్రంలో డెంగ్యూ మరణాలు నమోదైన వార్తలు అవాస్తవమనీ, రాష్ట్రంలో ప్పటివరకూ ఒక్క డెంగ్యూ కేసు కూడా నమోదు కాలేదని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.

మన్ కీ బాత్ ..

తెలుగు భాష అద్భుతమైన భాష అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. ఈరోజు మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆకాశవాణితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ... ఈ నెల 29న తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా దేశవిదేశాల్లోని తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**-------------------------BYTE-------------------------**

రాజకీయ నేపథ్యం లేని యువత రాజకీయాల్లోకి రావాలని ఎర్రకోట నుంచి తాము ఇచ్చిన సందేశానికి మంచి స్పందన లభిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఎటువంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేని యువత రాజకీయాల్లోకి రావడం వల్ల వారి ఆలోచనలు, ఉత్సాహం ... లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయని, వారు వేసే ప్రతీ అడుగు వారి భవిష్యత్తునే కాకుండా దేశ భవిష్యత్తును కూడా మారుస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

**-------------------------BYTE-------------------------**

అంతరిక్ష రంగంలో చేపట్టిన సంస్కరణలతో దేశంలోని యువత లబ్ధిపొందారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత సంవత్సరం ఇదే రోజున చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ భాగంలోని శివ-శక్తి స్థలంలో విజయవంతంగా ల్యాండ్ అయిందని,

ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచిందని నరేంద్ర మోదీ గుర్తుచేశారు.

--------------------------**BYTE**--------------------------

ఆరోగ్య పరంగా మానవ జీవితంలో ఫిట్‌నెస్‌కు ప్రాముఖ్యత ఉందని, ఫిట్‌నెస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన ఫిట్ ఇండియా ప్రచారం మంచి ఫలితాలు ఇస్తోందని, ఆరోగ్యంగా ఉండేందుకు యోగా, చిరుధాన్యాలు వంటి వాటికి ప్రజలు ఇప్పుడు ఎక్కువ మొగ్గు చూపుతున్నారని ప్రధానమంత్రి అన్నారు. పిల్లల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమనీ, నూతన విద్యా విధానానికి పౌష్టికాహార ప్రచారాన్ని జోడించి నిర్వహిస్తున్న 'పోషణ్ భీ- పఢాయి భీ' కార్యక్రమం పిల్లల సమతుల అభివృద్ధిపై దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు.

--------------------------**BYTE**--------------------------

వర్షాకాలం సందర్భంగా నిర్వహిస్తున్న 'క్యాచ్ ద రెయిన్ మూవ్‌మెంట్'లో ప్రజలంతా భాగస్వాములు కావాలని ప్రధాని పిలుపు ఇచ్చారు. 'ఏక్ పేడ్ - మా కే నామ్' ప్రచారం లో భాగంగా ఎక్కువ మొక్కలను నాటాలని కోరారు.

పారిస్‌లో త్వరలో జరిగే పారాలింపిక్స్ లో పాల్గొనే. మన దివ్యాంగ క్రీడాకారులను #cheer4bharatతో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

**రియాక్షన్స్**

మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రస్తావించిన వివిధ అంశాలను పలువురు స్వాగతించారు

............ బైట్స్ ..........

అనౌన్స్మెంట్స్

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారమవుతుంది.

................................................................................................................

సిఎం డిమాలిష్

ప్రభుత్వం పై ఒత్తిడి ఉన్నప్పటికీ హైడ్రా... అన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరంలో చెరువులను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ లో ఈరోజు కోకాపేట్ హరేకృష్ణ హెరిటేజ్ టవర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనంత శేష స్థాపన వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. బ్రహ్మ కుమారీస్ ద్విదశాబ్ది ఉత్సవాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. యువతను డ్రగ్స్ నుంచి కాపాడేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామనీ, డ్రగ్స్ నమూనాలను గుర్తించేందుకు నార్కొటిక్స్ బ్యూరో ఏర్పాటు

చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. డెస్క్

హైడ్రా రిపోర్ట్

హైదరాబాద్ నగరంలో గత 20 రోజులుగా జరిపిన కూల్చివేతలపై తెలంగాణ ప్రభుత్వానికి హైడ్రా నివేదికను సమర్పించింది. ఇప్పటివరకూ 18 ప్రాంతాల్లో కూల్చివేతలు జరిపి .. 43 ఎకరాల ఆక్రమిత ల్యాండ్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఆ నివేదికలో పేర్కొంది.

పిటిసి

డెంగ్యూ

రాష్ట్రంలో ఇప్పటివరకు డెంగ్యూ కేసులు ఒక్కటి కూడా నమోదు కాలేదని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. హన్మకొండ, సిద్దిపేట, కామారెడ్డి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ తో సహా అనేక జిల్లాల్లో ఒక్కో డెంగ్యూ మరణం, మహబూబా బాద్ లో రెండు డెంగ్యూ మరణాలు సంభవించాయని వచ్చిన వార్త అవాస్తవమన్నారు. డెంగ్యూ పై తీసుకున్న చర్యలపై ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ.. అన్ని ఆరోగ్య కేంద్రాలలో టెస్టింగ్ ల్యాబ్స్ లో డెంగ్యూ చికిత్సకి కావాల్సిన మందులు, టెస్టింగ్ సామాగ్రి అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జులై లో ప్రారంభించిన ఇంటింటి సర్వే ను ఆరోగ్యశాఖ కొనసాగిస్తోందని మంత్రి తెలిపారు.

డెస్క్

హరీష్ రావు

నూతనంగా ఏర్పాటైన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానీటరింగ్ అండ్ ప్రొటెక్షన్ – హైడ్రా సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని బిఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. నగర ప్రణాళిక సమస్యలపై దృష్టి సారించేందుకు ఏర్పాటు చేసిన హైడ్రాను ప్రతిపక్ష నాయకులు ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులపై చట్ట పరిధిని మించి ప్రయోగిస్తున్నారని అన్నారు. డెస్క్

హాలిడే

రేపు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాద్ లోని పాఠశాలలకు తెలంగాణ ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించింది. ఈ నెలలో ఇది రెండవ సాధారణ సెలవు అంతకుముందు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 వ తేదీన సెలవు ప్రకటించారు.

డెస్క్

క్రీడలు- సి ఎం

ఒలంపిక్స్ లో పతకాలను సాధించే లక్ష్యంగా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని వచ్చే ఏడాది తెలంగాణ ప్రభుత్వం ప్రారంభిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. గచ్చిబౌలి స్టేడియంలో ఎన్ ఎమ్ డి సి హైదరాబాద్ మారథాన్ ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... యువతను క్రీడలవైపు మళ్లించేందుకు, వారికి శిక్షణ ఇచ్చే విధంగా రాష్ట్రంలో

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి కోచ్ లను తీసుకొచ్చి క్రీడలకు శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. 2036 లో భారత్ లో జరిగే ఒలంపిక్స్ ను హైదరాబాద్ లో నిర్వహించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. డెస్క్

పెద్దపులి- మంచిర్యాల

మంచిర్యాల జిల్లా జన్నారం కవ్వాల్ అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు..గోండు గూడ బిట్ పరిధిలోని జువ్వి గూడ ప్రాంతం లో పులి అడుగులను అటవీ సిబ్బంది కనుగొన్నారు... గోండు గూడ కు చెందిన ఆవు దూడ పై పులి దాడి చేసి గాయ పర్చడం తో స్థానికులు అటవీశాఖ అధికారుల దృష్టి కి తిసుకపోవడం తో అటవీ సిబ్బంది అప్రమత్తం అయ్యారు.మూడున్నర సంవత్సరాల వయస్సు గల మగపెద్ద పులి గా అడుగులను చూసి గుర్తుచామని, అటవీ సమీపంలో కి వెళ్లవద్దని స్థానికులకు అటవీ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు.

(PTC)

**MKB:** Prime Minister Narendra Modi has hailed Telugu as a wonderful language. Speaking at the Mann Ki Baat programme on All India Radio today, the Prime Minister extended his greetings to all Telugu speakers across the world on the occasion of Telugu Language Day on 29th of this month.

(**BYTE**)

The Prime Minister said that this year's his call from the Red Fort to connect one lakh youth without political background with the political system is getting a good

response. Modi expressed confidence that the entry of youth without any political background into politics will help them achieve the goal of a blossoming India with their experience and enthusiasm and the step they take will change their future and also the future of the country.

**(BYTE)**

The Prime Minister said that the reforms undertaken in the space sector have benefited the youth of the country. He reminded that on this day last year, Chandrayaan-3 successfully landed at the Shiva-Shakti space in the southern part of the moon, making India the first country in the world to achieve this feat.

**(BYTE)**

The Prime Minister said that fitness has a lot of importance in life and the Fit India campaign to create awareness about fitness is yielding good results and people are now giving priority to yoga and millets to stay healthy.

**(BYTE)**

He said providing nutritious food to children for their health is the priority of the country. The Prime Minister said that the 'Poshan Bhi- Padhai Bhi' campaign, which is being run in connection with the nutrition campaign to the new education policy, has focused on balanced development of children.

**(BYTE)**

He called upon people to participate in the 'Catch the Rain Movement' during the monsoon season. He asked people to plant more trees as part of the 'Ek Ped - Maa Ke Naam' campaign. Participating in the Paralympics to be held soon in Paris. He appealed to encourage divyang sportspersons who are participating in the Paralympics to be held soon in Paris with #cheer4bharat .(NSD)--26

**MKB-REACTIONS (TELUGU& URDU):**

People welcomed several points that mentioned by Prime Minister in his MKB speech. (DESK)

**(BYTES)**

**ANNOUNCEMENT**

The Telugu version of the Prime Minister's Mann Ki Baat address will be re-broadcast at 8 pm tonight.(DESK)

**CM- SPORTS**: Chief Minister Revanth Reddy today said that the government of Telangana will establish a Sports University next academic year with an aim to produce sportspersons who can win Olympic medals. The Chief Minister was speaking at the concluding programmes of the NMDC Hyderabad Marathon at Gachibowli Stadium. The Chief Minister said Young India Sports University was planned on the lines of Young India Skills University established recently to provide skills to youth in various sectors. He stated that the Sports University

would rope in international coaches to train the athletes of state. Revanth Reddy said as India plans to bid to host the 2036 Summer Olympics, he has requested the Centre to organise the Olympics in Hyderabad. (DESK)--10

**DENGUE**: Telangana Health Minister Damodar Raja Narasimha said that there were no dengue cases reported in the state so far. He clarified that fake dengue deaths have been reported from various districts including one each from Hanamkonda, Nagarkurnool, Rangareddy, Kamareddy and Siddipet while two reported from Mahbubabad. Addressing the proactive measures taken to deal with dengue, the Health Minister stated that adequate medicines, testing kits, and other logistics are available at all health care centers and testing labs. The health department is also conducting a door-to-door survey which was initiated in July and is currently ongoing. (DESK)---8
---47

**HOLIDAY**: Telangana Government declared a general holiday to Schools tomorrow in Hyderabad on the occasion of Sri Krishna Ashtami. This will be the second general holiday of the month. Earlier, a holiday was declared on August 15 because of the Independence Day.(DESK)--4

**HARISH RAO**: BRS leader and Former Minister Harish Rao today alleged that the ruling Congress is misusing the newly established Hyderabad Disaster Response and Assets Monitoring and Protection (HYDRA) Agency, to settle political scores. He said HYDRA which was originally intended to address urban planning issues, is being used to target opposition leaders, specifically those from the BRS party, under the guise of enforcing the law. Addressing a press conference in Hyderabad, Harish Rao said Chief Minister Revanth Reddy is engaging in diversion politics, by focusing more on undermining its political rivals than addressing the pressing issues like viral fevers in the State. He said HYDRA is acting like an extra-judiciary organization and demolishing the constructions without prior notices. (DESK)—11

**CM- DEMOLISH**: Chief Minister Revanth Reddy said that despite all the pressure on his Government it is moving forward to demolish the illegal constructions, without backing down. He said strict action is being taken against those who have encroached tanks in Hyderabad city. The Chief Minister participated in the Ananta Sesha Sthapana Festival organized under the aegis of Hare Krishna Heritage Tower at Kokapet in Hyderabad today. Revanth Reddy also participated in the twenty years event of Brahma Kumaris. The Chief Minister said that a lot of efforts are being made to protect the youth from drugs, the

Narcotics Bureau has been set up to find out the roots of drugs and a skill university is being set up to enhance the skills of the youth.(DESK)--10
---72

**HYDRA- REPORT**: Hydra has submitted a report to the Telangana government on the demolition carried out in the last 20 days in Hyderabad city. So far, demolitions have been carried out at 18 locations, the report said. Hydra said 43 acres of land was saved through the demolitions. (PTC-HYD)---4

-

**HEADLINES**

1. Prime Minister Narendra Modi described Telugu has a wonderful language and extended his greetings to all Telugu people across the world on the occasion of Telugu language day on 29th of this month.
2. Chief Minister Renvath Reddy said that despite all the pressures on his government it is moving forward to demolish the illegal constructions without backing down.
3. Hydra said that demolitions have been carried out at 18 locations in the last 20 days in Hyderabad city and 43 acres of land was saved through it.
4. Telangana Health Minister Damodhar Raja Narsimha said that clarified that the reported dengue deaths were fake and there were no dengue cases in the state.

-

**ORDER-** MKB – MKB REACTIONS – ANNOUCEMENT – ---BREAK**---CM** DEMOLISH – HYDRA REPORT – DENGUE – HARISH RAO – HOLIDAY- ADD OTHER ITEMS IF ANY….